శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభమైన అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌లో ఎగురుతున్న పతంగులు

పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

మంత్రి జూపల్లి చేతుల మీదుగా ప్రారంభం.. ● వచ్చే ఏడాది నుంచి గ్రామాల్లోనూ నిర్వహణ

హైదరాబాద్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో అంతర్జాతీయ పతంగులు, మిఠాయిల పండుగ (కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్)ను మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి కైట్ ఫెస్టివల్ దోహదపడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది నుంచి గ్రామాలు, మండల కేంద్రాల్లోనూ కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు చెప్పారు. ఇసుక తప్ప ఏమీలేని సింగపూర్, దుబాయ్ లాంటి దేశాలు పర్యాటక రంగంలో ఎంతో ప్రగతి సాధించాయని, అన్ని వనరులూ ఉన్న మన దేశంలో పర్యాటక రంగాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నదని, అందులో భాగంగానే అత్యంత సీనియర్ అయిన జూపల్లికి పర్యాటక శాఖ బాధ్యతలు అప్పగించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ఫెస్టివల్ ప్రారంభానికి ముందు పర్యాటక శాఖ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. అనంతరం 16 దేశాలకు చెందిన కైట్ ఫ్లైయర్స్ వివిధ రకాల పతంగులను ఎగురవేశారు. కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా పెద్ద సంఖ్యలో మిఠాయిలు, చేనేత వస్తువుల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

లోకం పోకడ

సంక్రాంతి ఘనంగా జరుపుకుందామని నేను రాసిచ్చిన పాపింగుల లిస్టులు ఎక్కడండీ?

● యాదగిరిగుట్టలో భక్తుల సందడి

సంక్రాంతి పండుగకు వరుస సెలవులు రావడంతో యాదగిరిగుట్టలో భక్తుల సందడి పెరిగింది. శనివారం స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని 25 వేల మంది భక్తులు దర్శించుకున్నట్టు ఆలయ అధికారులు వెల్లడించారు. శ్రీవారి ఖజానాకు రూ.38,76,091 ఆదాయం సమకూరిందని ఈవో రామకృష్ణారావు తెలిపారు.

–యాదగిరిగుట్ట

హైకోర్టుకు వర్సిటీ భూములు ఇవ్వొద్దు

- గవర్నర్, సీఎంకు విద్యార్థుల విజ్ఞప్తులు
- ఆరో రోజూ కొనసాగిన నిరసన
- సెలవు రోజులోనూ ఆందోళనలు

వియ్ వాంట్ జస్టిస్

హైకోర్టుకు వర్సిటీ భూములు ఇవ్వొద్దని చెట్లకు పూజలు చేస్తూ నిరసన తెలుపుతున్న విద్యార్థులు

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 13: వ్యవసాయ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు ఇవ్వొద్దని వ్యవసాయ వర్సిటీ విద్యార్థులు చేపట్టిన నిరసనలు కొనసాగుతున్నాయి. జీవో నంబర్ 55ను విరమించే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఆరో రోజైన శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. వర్సిటీ ప్రధాన గేటు వద్ద బైఠాయించారు. బయోడైవర్సిటీ పార్కుకు ర్యాలీగా వెళ్లారు. పాలు, నీళ్లతో కడిగి పసుపు కుంకుమతో చెట్లకు పూజలు చేశారు. అనంతరం వంటావార్పు, బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. వర్సిటీ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట ర్యాలీ నిర్వహించారు. సేవ్ ద యూనివర్సిటీ ల్యాండ్స్, సేవ్ ఫార్మర్స్, స్టూడెంట్ పవర్ నేషనల్ పవర్ అంటూ నినాదాలు చేశారు. శాస్త్రవేత్తలు, ఉద్యోగులు.. విద్యార్థులకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఒంటెత్తు పోకడ కొనసాగిస్తుందని విమర్శించారు. వర్సిటీ పరిధిలో హైకోర్టు నిర్మించడం వల్ల పర్యావరణం, వ్యవసాయ పరిశోధనలు, జీవ వైవిధ్యానికి అపార నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మనస్సు మార్చాలని ప్రకృతిని వేడుకున్నారు. వారికి ఎక్స్ వేదిక ద్వారా వ్యవసాయ వర్సిటీ నాడు, నేడు, భవిష్యత్తు ప్రణాళికను పంపించారు. వారి మనస్సు మారి జీవో నంబర్ 55ని రద్దు చేయాలని వేడుకొన్నారు.

జీవరాశి మనుగడకు వర్సిటీ దోహదం

వ్యవసాయ వర్సిటీ అనేక జీవరాసులు, వివిధ రకాల చెట్లు, జీవరాశి మనుగడకు దోహద పడుతున్నదని పలువురు వర్సిటీ విద్యార్థులు అన్నారు. రాజధాని హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న వ్యవసాయ వర్సిటీ దేశంలో ఎక్కడా లేని ప్రాధాన్యాన్ని సంతరించుకుందని గుర్తుచేశారు. ఆరో రోజు నిరసనల్లో వర్సిటీ కళాశాల విద్యార్థి సంఘాల నాయకులు రాజ్ కుమార్, శ్రీజ, అరవింద్, మధూకర్, సత్యమూర్తి, సురేందర్, దీక్షిత్, భానుచందర్, హరిప్రియ, శిరీష, అరవింద్, వంశీచందర్‌రెడ్డి, వినయ్ రెడ్డి, శంకర్ నాయక్, రాకేశ్, ఆధ్వర్యంలో విద్యార్థులు వర్సిటీ ప్రధాన కార్యాలయం గేటు వద్ద బైఠాయించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

చలి వణుకు

	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	14.3°c	34.6°c
రంగారెడ్డి	14.4°c	34.6°c
మెదక్	16.2°c	33.4°c
వరంగల్	17.0°c	29.0°c
నల్లగొండ	18.4°c	30.0°c
కరీంనగర్	19.0°c	31.0°c
హైదరాబాద్	19.4°c	31.4°c
మహబూబ్‌నగర్	19.5°c	33.0°c
నిజామాబాద్	19.8°c	32.9°c
ఖమ్మం	20.0°c	32.0°c

నాగోబా జాతరకు మెస్రం వంశీయుల శ్రీకారం

ఇంద్రవెల్లి, జనవరి 13: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్ నాగోబా జాతర నిర్వహణ కోసం మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి కెస్లాపూర్‌కు చేరుకుని.. గ్రామంలోని పురాతన నాగోబా దేవస్థానం (మురాడి)లో సంప్రదాయ పూజలు చేశారు. అనంతరం సమావేశం నిర్వహించి నాగోబాకు ఫిబ్రవరి 9న నిర్వహించే మహాపూజలతోపాటు గ్రామాల్లో వారం రోజుల పాటు ప్రచారం నిర్వహించే ఎడ్లబండిపై చర్చించారు. సమావేశంలో మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్ పటేల్, పెద్దలు, వంశీయులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ ఎంపీగా పోటీ చేస్తా

- కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే రాముని సందేశం
- కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి

హైదరాబాద్, జనవరి 13(నమస్తే తెలంగాణ): అధిష్ఠానం అవకాశం ఇస్తే నాగర్‌కర్నూల్ ఎంపీగా పోటీ చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి అధిష్ఠానంతో తన పోటీపై చర్చించినట్టు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ 16 సీట్లను గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. రాజీవ్‌గాంధీ హయాంలోనే రామాలయ నిర్మాణానికి పునాది వేశామని, కోర్టు కేసులతో అది నిలిచిపోయిందని గుర్తుచేశారు. తమ పార్టీ డీఎన్‌ఏలోనే రాముని సందేశం ఉన్నదని అన్నారు.

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
రెడ్డి స్పెషల్

వధువు కావలెను

★రెడ్డి:30 Yrs, 6 Ft, MS, USA, SWE, 300K, H1B, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన India/ USA వధువు కావలెను. 7207930999

★రెడ్డి:30 Yrs, 5'10", B.Tech, SWE, Canada, 90K గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★రెడ్డి:30 Yrs, 5'8", M.Tech, SWE UK, 36 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి:30 Yrs, 5'10", MS, Australia, SWE, 50 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:31 Yrs, 5'8", MS, Germany, 90K, SWE వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★రెడ్డి:28 Yrs, 5'10", MS, SWE, Sweeden, 50 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:28 Yrs, 5'6", MBBS, MS, Doctor, 25 Lakhs P/A, 30 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి:27 Yrs, 5'10", M.Tech, (IIT), SWE, 40 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★రెడ్డి–II Match: 33 Yrs, 5'11", MBA (IIT), SWE, 36 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★రెడ్డి–II Match: 35 Yrs, 5'11", MS, USA, SWE, 150K H1B గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను

★రెడ్డి:27 Yrs, 5'7", MS, SWE 170K, USA, H1B, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★రెడ్డి:31 Yrs, 5'5", MS, USA, SWE, 110K, H1B, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి:28 Yrs, 5'5", MS, UK, SWE, 100K వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి:28 Yrs, 5'4", B.Tech, MS, Europe వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:27 Yrs, 5'6", B.Tech, SWE, 13 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★రెడ్డి:26 Yrs, 5'5", M.Tech (IIIT), SWE, 8 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:28 Yrs, 5'3", BE, MBA (IIM), SWE, 25 Lakhs PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి:24 Yrs, 5'4", B.Tech, 6 Cr. ప్రాపర్టీ గల వధువుకి India/US వరుడు కావలెను. 9701960229

★రెడ్డి–II Match: 33 Yrs, 5'6", B.Tech, MBA, SWE, 70,000/-PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి–II Match: 29 Yrs, 5'3", MS, USA, SWE, H1B, 115K గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

కళ్యాణ వేదికలు

★T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★గౌడ వివాహ వేదిక: For all Casts. Contact Personally. Ph: Ashok Goud - 8309610858, Anjaiah Goud - 9985509147

★మైత్రి రెడ్డి Matrimoney: Only for Reddy's. Local/Abroad/ Doctors/ Engineers/ Business Matches చూడబడును. Fast Settlement. Hyd. L.B.Nagar. 8897213126/8019468462

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/- 9848077857

అనారోగ్యంతో మృతి చెందిన చిరుత

చిరుతల సంచారం.. స్థానికుల భయాందోళన

- మూడు పులులు ప్రత్యక్షం.. అందులో ఒకటి మృతి

దామరగిద్ద, జనవరి 13: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్‌పల్లి, వత్తుగుండ్ల గ్రామ శివారు అటవీ ప్రాంతంలో చిరుతల సంచారంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మొత్తం మూడు చిరుతలు కనిపించాయని, వాటిలో పెద్దదైన చిరుత అనారోగ్యంతో బాధపడుతూ అడవి నుంచి బయటకు వచ్చి శనివారం పొలాల వెంట ప్రత్యక్షమైందని తెలిపారు. నిస్సహాయ స్థితిలో ఉన్న చిరుతను స్థానికులు వీడియోలు, ఫొటోలు తీసినా.. తనకేమీ పట్టనట్టు వెళ్లిపోయింది. సమాచారం అందుకున్న అటవీ రేంజ్ అధికారి సంతోశ్, ఎస్సై శ్రీనివాస్‌రావు అక్కడికి చేరుకున్నారు. అస్వస్థతకు గురైన చిరుతకు చికిత్స అందించే క్రమంలో చనిపోయిందని వారు తెలిపారు. ఇంకా రెండు చిరుతల కోసం గాలిస్తున్నామని, అటవీ సమీప ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా పొలాల వద్దకు వెళ్లొద్దని సూచించారు.

దరిగాం అడవుల్లో ఆడ పులి సేఫ్

- ఫలించిన అటవీశాఖ అధికారుల అన్వేషణ
- పశువును వేటాడుతూ కెమెరాకు చిక్కిన ఆడపులి
- కే-14, కే-16, కే-17 పులుల పాదముద్రలు సైతం గుర్తింపు
- ఊపిరి పీల్చుకున్న అటవీ అధికారులు

దరిగాం అటవీ ప్రాంతంలో పశువును వేటాడుతూ కెమెరాకు చిక్కిన ఎస్-6 పులి

కుమ్రం భీం ఆసిఫాబాద్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ కారిడార్‌లో అటవీ అధికారులు చేపట్టిన పులుల అన్వేషణ ఎట్టకేలకు ఫలించింది. విషప్రయోగంలో చనిపోయిందనుకున్న ఎస్-6 పులి క్షేమంగానే ఉన్నట్టు తెలిసింది. దరిగాం అటవీ ప్రాంతంలో ఎస్-6 పులి.. పశువులను వేటాడుతూ కెమెరాకు చిక్కింది. దరిగాం అడవుల్లో కే-15 ఈ నెల 6న మరణించగా, మరుసటి రోజే ఐదేండ్ల మగ పులి ఎస్-9 సైతం చనిపోయింది. దీంతో సీరియగా తీసుకున్న ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. విషప్రయోగం జరిగినట్టు గుర్తించారు. అదే ప్రాంతంలో నాలుగు పులుల పాదముద్రలు లభించడంతో అన్వేషణ మొదలుపెట్టారు. ఈ నెల 9న టైగర్ రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. మొదటి రోజు 14 ట్రాకింగ్ బృందాలు, 22 ట్రాప్ కెమెరాలతో దరిగాం అటవీ ప్రాంతాన్ని జల్లెడపట్టారు. పులుల జాడ తెలియకపోవడంతో ట్రాకింగ్ బృందాల సంఖ్యను 72కు పెంచి దరిగాంతోపాటు సర్కపల్లి, గొంది అటవీ ప్రాంతాల్లోనూ గాలింపు చర్యలు చేపట్టారు. 105 కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ నెల 11న దరిగాం గొంది అటవీ ప్రాంతంలో పశువుపై పులి దాడి చేస్తూ ట్రాప్ కెమెరాకు చిక్కింది. దాని పాదముద్రల ఆధారంగా మూడేండ్ల వయస్సున్న ఆడపులి ఎస్-6గా అధికారులు గుర్తించారు. కే-14, కే-16, కే-17 పులుల పాదముద్రలను సైతం అటవీ అధికారులు గుర్తించారు. పులులు సురక్షితంగా ఉండటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

చేప.. చేప.. ఎక్కడున్నావ్?

1-తరువాయి...

అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఈ శాఖకు ప్రత్యేకంగా మంత్రి లేకపోవడం కూడా ఈ పథకం అమలుపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

వంద కోట్లకుపైగా బిల్లులు పెండింగ్

నిరుడు చేపల పంపిణీకి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతిసారి నవంబర్ లేదా డిసెంబర్‌లో ప్రభుత్వం బిల్లులను మంజూరు చేస్తుంది. కానీ ఈసారి ఎన్నికల నేపథ్యంలో గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేకపోయింది. దీంతో సుమారు రూ.104 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉండిపోయాయి. బిల్లులు విడుదల చేయాలంటూ కాంట్రాక్టర్లు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. నిత్యం మత్స్య శాఖ కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. దీంతో ఒత్తిడి తట్టుకోలేక బిల్లులను విడుదల చేయాలని పలుమార్లు అధికారులు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు తెలిసింది. అయితే ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో సమాధానం రాలేదని సమాచారం. దీంతో అధికారుల్లోనూ ఆందోళన మొదలైంది. బిల్లులు ఆలస్యమైతే కాంట్రాక్టర్ల నుంచి మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుందని తలలు పట్టుకుంటున్నట్టు తెలిసింది.

33 వేల కోట్ల సంపద సృష్టి

రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణలో ఏడాదికి 1.5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి మాత్రమే ఉండేది. అది ఇప్పుడు 4.5 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెరిగింది. అంటే పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.33 వేల కోట్ల సంపద సృష్టి జరిగింది. ఈ పథకం ద్వారా గత ఎనిమిదేండ్లలో రూ.520 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం సుమారు రూ.450 కోట్లు చేపపిల్లలు, రొయ్యపిల్లల్ని పంపిణీ చేసింది. ఆ లెక్కన చేసిన ఖర్చుకు ఆరు రెట్ల సంపదను సృష్టించడం గమనార్హం. రాష్ట్రంలోనే చేపపిల్లల ఉత్పత్తి పెరగటంతో ఏపీ, ఇతర రాష్ట్రాల నుంచి చేపల దిగుమతి దాదాపు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో రాజకీయాలతో సంబంధం లేకుండా పథకాన్ని కొనసాగించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు.

యాదగిరిగుట్టకు భోగ్ సర్టిఫికెట్

- అందజేసిన కేంద్ర ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ సీఈవో

యాదగిరిగుట్ట ఆలయ అధికారికి భోగ్ సర్టిఫికెట్ అందజేస్తున్న కేంద్ర ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ సీఈవో కమలవర్ధన్‌రావు

యాదగిరిగుట్ట, జనవరి 13 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానానికి ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ జాతీయ సర్టిఫికెట్ భోగ్ (భగవంతునికి ఆనందకరమైన, పరిశుభ్రమైన ప్రసాదం సమర్పణ) వరించింది. ఆ సర్టిఫికెట్‌ను శనివారం యాదగిరిగుట్ట దేవాలయంలో ఆలయ అధికారులకు కేంద్ర ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ సీఈవో కమలవర్ధన్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 70కిపైగా దేవాలయాలు భోగ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని వంటి ప్రముఖ దేవాలయాలకు మాత్రమే ఇప్పటివరకు ఈ గుర్తింపు రాగా, తెలంగాణలో రెండు దేవాలయాలకు రావడం విశేషంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. వర్గల్ దేవాలయం, యాదగిరిగుట్ట దేవస్థానానికి తొలిసారిగా ఈ గుర్తింపు లభించిందని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక ఆడిట్ బృందం యాదగిరిగుట్ట, వర్గల్ దేవాలయాలను సందర్శించిందని చెప్పారు. నైవేద్యం, అన్నప్రసాదాల నాణ్యత, కిచెన్ నిర్వహణ, ఆహారం తయారీ విధానం, పాటిస్తున్న శుచి, శుభ్రత అంశాలపై పరిశీలన చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకున్న కేంద్ర బృందం 'భోగ్' గుర్తింపునకు రిఫర్ చేసిందని తెలిపారు. భోగ్ సర్టిఫికెట్ సాధించేందుకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఎంతో కృషి చేసిందని చెప్పారు.

ప్రోత్సాహకాలు కొనసాగుతాయా?

- నూతన పారిశ్రామిక విధానంపై బడ్జెట్‌లో స్పష్టత
- పారిశ్రామికవర్గాలతో ప్రభుత్వం చర్చలు

హైదరాబాద్, జనవరి 13(నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్న నూతన పారిశ్రామిక విధానంపై వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో స్పష్టత రానున్నది. అనుమతుల విధానం, భూ కేటాయింపులు, ప్రోత్సాహకాలు, సబ్సిడీలు తదితర అంశాలపై బడ్జెట్ సందర్భంగా ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించనున్నదని అధికారవర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం అమలవుతున్న టీఎస్ ఐపాస్‌కు స్వల్ప మార్పులతో ఈ కొత్త విధానం ఉండనున్నదని చెప్తున్నారు. నూతన పారిశ్రామిక విధానం విధి విధానాలపై ఇప్పటికే రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు వివిధ పరిశ్రమ సంఘాలు, సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం పారిశ్రామికరంగ పరిస్థితి, సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సుదీర్ఘంగా చర్చలు జరిపారు. మరోవైపు, రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ పెట్టుబడులు తీసుకొచ్చే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ జీవశాస్త్రాల సదస్సు బయోఏషియా నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

గత ప్రభుత్వంలో పెట్టుబడుల వెల్లువ

కేసీఆర్ హయాంలో పారిశ్రామికరంగం శరవేగంగా అభివృద్ధి చెందింది. టీఎస్ఐపాస్ ద్వారా సింగిల్ విండో అనుమతులు జారీచేసి వివిధ రకాల రాయితీలు కల్పించడంతో మరే రాష్ట్రంలోనూ లేనంతగా తెలంగాణకు పెట్టుబడులు తరలివచ్చాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సైతం ఇవే రాయితీలను కొనసాగించాలని యోచిస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో బడ్జెట్‌లో ప్రభుత్వం పరిశ్రమలకు ఎటువంటి తాయిలాలు ప్రకటిస్తుందన్న ఆసక్తి పారిశ్రామిక వర్గాల్లో నెలకొన్నది.

నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఎంయూలో...

సెంట్రల్ యూనివర్సిటీ హోదా కలిగిన ఇండియన్ మారిటైం యూనివర్సిటీ (ఐఎంయూ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 16
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: నాటికల్ సైన్స్, మెరైన్ ఇంజినీరింగ్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జనవరి 24
- వెబ్‌సైట్: http://www.imu.edu.in

స్పెషలిస్ట్ పోస్టులు

కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది.

- మొత్తం ఖాళీలు: 121
- పోస్టులు: గ్రేడ్-3 స్పెషలిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ జియాలజిస్ట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 1
- వెబ్‌సైట్: https://www.upsconline.nic.in

డీఆర్‌డీవోలో...

డీఆర్‌డీవో పరిధిలోని టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ ల్యాబొరేటరీలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: జేఆర్ఎఫ్
- విభాగాలు: మెకానికల్, ఫిజిక్స్, ఈసీఈ, ఎలక్ట్రానిక్స్, సీఎస్ఈ
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: జనవరి 30 – ఫిబ్రవరి 8 మధ్య నిర్వహిస్తారు
- వెబ్‌సైట్: https://www.drdo.gov.in/

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- పాలిటీ, ఫిజిక్స్, గణితం కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.